క్లుప్తంగా

రవీందర్ రాథోడ్‌కు పదోన్నతి

పెద్దపల్లిరూరల్: ఇన్‌చార్జి డీఆర్డీవోగా విధులు నిర్వర్తిస్తున్న రవీందర్ రాథోడ్‌కు డీఆర్డీవోగా పదోన్నతి కల్పించారు. ఈమేరకు సోమవారం ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మంచిర్యాలలో పనిచేస్తూ ఆయన జిల్లాకు బదిలీపై వచ్చారు.

డీఎస్సీ పరీక్షకు 232 మంది హాజరు

పెద్దపల్లిరూరల్/రామగిరి: జిల్లాలో సోమవారం జరిగిన డీఎస్సీ పరీక్షకు 232 మంది అభ్యర్థులు హాజరయ్యారని డీఈవో మాధవి తెలిపారు. 309 మందికి 77 మంది గైర్హాజరయ్యారని ఆమె వివరించారు.

బీజేపీని బలోపేతం చేస్తాం

పెద్దపల్లిరూరల్: బీజేపీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చిలారపు పర్వతాలు, పట్టణ అధ్యక్షుడు కావేటి రాజ్‌గోపాల్ అన్నారు. పెద్దపల్లి పట్టణ యువ మోర్చా అధ్యక్షుడిగా కుక్క వంశీ, ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా పెర్క సాగర్, మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా ఖాసింబాబును నియమించి నియామక పత్రాలు అందజేశారు. అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, నాయకులు సంపత్‌రావు, ఈర్ల శంకర్, రాకేశ్, శ్రీనివాస్, వంశీ తదితరులున్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

ఫెర్టిలైజర్‌సిటీ: పాలకుర్తి మండలం ఎల్కలపల్లి మండల పరిషత్ పాఠశాలలో సోమవారం బండారి రాజయ్య ద్వితీయ వర్ధంతి పురస్కరించుకొని బండారి ప్రసాద్–సుజాత విద్యార్థులకు నోట్ పుస్తకాలు, జామెంట్రీ బాక్స్‌లు, పండ్లు పంపిణీ చేశారు. పాఠశాల హెచ్‌ఎం లక్ష్మీనారాయణ, పంచాయతీ సెక్రటరీ రమ్య, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెండు రెస్టారెంట్లు సీజ్

జ్యోతినగర్: ట్రేడ్ లైసెన్సులు లేని రెండు రెస్టారెంట్లను రామగుండం నగరపాలక సంస్థ అధికారులు సోమవారం సీజ్ చేశారు. వివరాలిలా ఉన్నాయి.. ఎన్టీపీసీ ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్డులోని శాన్వి ఫుడ్ లాంజ్, సంప్రదాయ రెస్టారెంట్‌లు గత నెలలుగా చెల్లుబాటులో ఉన్న డీ అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ లేకున్నా.. వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఈవిషయంపై నగర పాలక సంస్థ అధికారులు నోటీసులు జారీచేశారు. నోటీసులకు నిర్వాహకుల నుంచి స్పందన రాలేదు. దీంతో కమిషనర్ ఆదేశాల మేరకు వాటిని సీజ్ చేసినట్లు హెల్త్ అసిస్టెంట్ కిరణ్ తెలిపారు.

జ్వరంతో కాంగ్రెస్ నేత మృతి

ముత్తారం: మండల కేంద్రంలోని కాసార్లగడ్డకు చెందిన బాలసాని మొగిలి(60) జ్వరంతో బాధపడుతూ సోమవారం మృతిచెందారు. ఆయన కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు. కొద్ది రోజులుగా జ్వరంతో బాధపడుతున్నారు. ఆయనకు భార్య సరోజన, ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. ఆయన మృతిపై పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

అనారోగ్యంతో ఖని కోర్టు కానిస్టేబుల్..

గోదావరిఖనిటౌన్: గోదావరిఖని వన్ టౌన్ హెడ్ కానిస్టేబుల్, స్థానిక సబ్ కోర్టులో కోర్టు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కుక్క లక్ష్మీనారాయణ(54) హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతిచెందాడు. పెద్దపల్లి జిల్లా బంధంపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ 1990లో పోలీస్ కానిస్టేబుల్‌గా విధుల్లో చేరి మంథని, రామగుండం, పెద్దపల్లిలో పని చేశారు. 2018లో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. అనంతరం గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సబ్ కోర్టులో కోర్టు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. శ్వాస సంబంధిత వ్యాధితో 15 రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడికి భార్య శంకరమ్మతోపాటు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

గోదావరిఖనిటౌన్: ఎస్సీ వర్గీకరణకు సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పును, బీజేపీ ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 11, 12ల్లో ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు పసుల రాంమూర్తి అన్నారు. సోమవారం మార్కండేయకాలనీలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. హలో మాల.. చలో ఢిల్లీ కరపత్రం విడుదల చేశారు. రాష్ట్ర కార్యదర్శి గంట బబిత, జాతీయ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మగ్గిడి దీపక్‌కుమార్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఆరె దేవకర్ణ, నాయకులు ఎరుకల లక్ష్మణ్‌రావు, గాదం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అండర్–16 క్రికెట్ జట్టుకు ఎంపిక



కమాన్‌పూర్: మండల కేంద్రానికి చెందిన నల్లగొండ అజయ్ అండర్–16 క్రికెట్ జట్టుకు ఎంపికయ్యాడు. కరీంనగర్‌లో నిర్వహించిన ఎంపికలో ఉమ్మడి జిల్లా నుంచి 150 మంది పాల్గొనగా.. 15 మంది జట్టులో అజయ్ ఎంపికయ్యాడు.

స్వచ్ఛతలో భాగస్వాములు కావాలి



బసంత్‌నగర్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, అధికారులు



పన్నూర్‌లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డీపీవో ఆశాలత



ఓదెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఈవో సంధ్యారాణి

పాలకుర్తి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యులు కావాలని జిల్లా అటవీశాఖ అధికారి, పాలకుర్తి మండల ప్రత్యేకాధికారి శివయ్య కోరారు. సోమవారం మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమం ప్రారంభించగా.. బసంత్‌నగర్‌లో జరిగిన కార్యక్రమంలో డీఎఫ్‌వో శివయ్య పాల్గొన్నారు. స్థానిక ఆలీవర్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామ కూడలిలో మానవహారం నిర్వహించి స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేశారు. డీఎల్‌పీవో వేణుగోపాల్, ఎంపీవో సుదర్శన్, అంగన్‌వాడీ మండల సూపర్‌వైజర్ విజయ, ఐకేపీ ఏపీఎం సదానందం, బసంత్‌నగర్ పీహెచ్‌సీ వైద్యులు హరితభవాని తదితరులు పాల్గొన్నారు. కన్నాలలో ఎంపీడీవో శశికళ పాల్గొన్నారు.

రామగిరి: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డీపీవో ఆశాలత అన్నారు. పన్నూర్, రత్నాపూర్, లద్నాపూర్, ఆదివారంపేట గ్రామాల్లో పర్యటించారు. ఎంపీడీవో బద్రీ శైలజారాణి, పంచాయతీ కార్యదర్శి ప్రేమలత పాల్గొన్నారు. పన్నూర్ కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

ఓదెల: పరిసరాల పరిశుభ్రతతో అంటువ్యాధులు దూరమవుతాయని డిప్యూటీ సీఈవో, ఓదెల మండల ప్రత్యేక అధికారి సంధ్యారాణి అన్నారు. మండలంలోని పలు గ్రామాలను సందర్శించారు. ఎంపీడీవో తిరుపతి, ఎంపీవో షబ్బీర్, డాక్టర్ షాబోద్దీన్, ఎస్‌వో జ్యోతి పాల్గొన్నారు.

కోల్‌సిటీ: ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమం నిర్వహిస్తోందని రామగుండం నగరపాలక సంస్థ మేయర్ బంగి అనిల్‌కుమార్ అన్నారు. 30వ డివిజన్‌లో కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. డివిజన్‌లోని ప్రధాన పెద్ద కాలువ దాటడానికి యుద్ధ ప్రాతిపదికన కొత్త వంతెన నిర్మించాలని అధికారులను ఆదేశించారు. 9వ డివిజన్‌లోని జనగామ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.



కోల్‌సిటీ: కాలువపై వంతెన నిర్మించాలని అధికారులను ఆదేశిస్తున్న మేయర్ అనిల్‌కుమార్

సుల్తానాబాద్: పచ్చదనంలో ప్రజలందరి భాగస్వామ్యం అవసరమని మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి అన్నారు. స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమాన్ని స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ప్రారంభించి మాట్లాడారు. బస్టాండ్ ఆవరణలో మొక్కలు నాటారు. గాజుల రాజమల్లు, మున్సిపల్ కమిషనర్ శోభాశంకర్, వైస్ చైర్మన్ బిరుదు సమత, కృష్ణ, మేనేజర్ ఆలీమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతినగర్: ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించడమే లక్ష్యంగా స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమం ప్రారంభించామని మున్సిపల్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ అన్నారు. ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి సెంటర్‌లో ర్యాలీ ప్రారంభించారు.

గోదావరిఖనిటౌన్: పట్టణంలోని సంజయ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమాన్ని 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్విని ప్రకాశ్ చేపట్టారు. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయించారు.

సూపర్‌వైజర్ శ్రీను, వార్డు ఆఫీసర్ శంకర్, ఆర్పీ సరోజ తదితరులు పాల్గొన్నారు.

ఎలిగేడు: మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో ర్యాలీలు చేపట్టారు. మండల ప్రత్యేకాధికారి భాస్కర్, భాస్కర్‌రాబు, స్వర్ణ, మహేశ్వర్‌రెడ్డి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రామగిరి మండలం వెంకట్రావుపల్లి గ్రామ కార్యదర్శి కృష్ణ సూచించారు. కేకేనగర్ గ్రామంలో గ్రామసభ నిర్వహించి ర్యాలీ తీశారు. మాజీ సర్పంచులు బుర్ర ముత్యాలగౌడ్, చాట్ల సదానందం, అల్లూరు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ నీలిమ తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌రూరల్: గర్రెపల్లిలో మండల ప్రత్యేక అధికారి జగన్మోహన్‌రెడ్డి, ఎంపీడీవో దివ్యదర్శన్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యదర్శి లచ్చయ్య, మాజీ ఎంపీటీసీ పులి అనూష, హెచ్‌ఎం తదితరులున్నారు.

జూలపల్లి: సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేకాధికారి శంకర్ సూచించారు. మండల కేంద్రంలో ఎంపీడీవో పద్మజతో కలిసి స్వచ్ఛదనం.. పచ్చదనం నిర్వహించారు.

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని రాయదండి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో ఎంఏ అలీం తదితరులు పాల్గొన్నారు.

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 14, 39 డివిజన్ల పరిధిలో వార్డు ఆఫీసర్ కందుల స్వప్న పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్పొరేటర్లు పద్మ, జెట్టి జ్యోతి, శానిటరీ సూపర్‌వైజర్ ఆడెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్: స్వచ్ఛదనం.. పచ్చదనం మనందరి బాధ్యతని మండల ప్రత్యేక అధికారి దోమ ఆదిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.

అప్రకటిత విద్యుత్ కోతలతో ఇక్కట్లు

- చీకట్లో మగ్గుతున్న 14వ డివిజన్
- పట్టించుకోని అధికారులు

ఫెర్టిలైజర్‌సిటీ: అప్రకటితంగా విధిస్తున్న విద్యుత్ కోతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అసలే వర్షాకాలం.. సమయపాలన లేకుండా విద్యుత్ తొలగించడంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ ఎల్కలపల్లిగేట్, లక్ష్మీపురం గ్రామాల్లో కొన్ని నెలలుగా ఈ పరిస్థితి నెలకొంది.

సంవత్సర కాలంగా..

లక్ష్మీపురం, ఎల్కలపల్లిగేట్ గ్రామాల్లో 30 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్లు మోతాదుకు మించి విద్యుత్ కనెక్షన్లు పెరగడంతో గ్రామంలో విద్యుత్ సమస్యలు నెలకొంటున్నాయి. గృహోపకరణాల సామర్థ్యానికి అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్లను బిగించాల్సిన విద్యుత్‌శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలున్నాయి. గ్రామస్తులు విద్యుత్‌శాఖ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా చర్యలు చేపట్టడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు.



ఎల్కలపల్లిగేట్‌లో ట్రాన్స్‌ఫార్మర్ అధికారుల నిర్లక్ష్యం

లక్ష్మీపురం గ్రామానికి గతంలో అల్లూరు ఫీడర్ నుంచి విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంతో గ్రామస్తులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో విద్యుత్ శాఖ అధికారులు గౌతమినగర్ ఫీడర్ నుంచి విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. సమయపాలన లేకుండా విద్యుత్ కోత విధించడంతో ప్రజలు అధికారులపై ఆగ్రహంతో ఉన్నారు. ఏ సమయంలో విద్యుత్ కోత విధిస్తారో తెలియక అసహనం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అంతరాయాలపై గ్రామస్తులు విద్యుత్‌శాఖ అధికారులకు ఫోన్ ద్వారా సంప్రదించగా దురుసుగా సమాధానం చెబుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విద్యుత్ కోత సమయాలను సంబంధిత గ్రామాల సోషల్ మీడియా గ్రూపుల్లో సమాచారం అందించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

అంతరాయం లేకుండా సరఫరా చేయాలి

విద్యుత్ కోతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. డివిజన్ పరిధిలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేలా అధికారులు చొరవ చూపాలి. రాత్రివేళల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో చిన్నారులు, వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు. – అట్లా శేఖర్, లక్ష్మీపురం

త్వరలోనే పరిష్కరిస్తాం

లక్ష్మీపురం, ఎల్కలపల్లిగేట్ గ్రామంలో విద్యుత్ సమస్య దృష్టికి వచ్చింది. విద్యుత్ సరఫరా మెయిన్ లైన్‌లో లోపాలను గుర్తించి మరమ్మతులు చేశాం. త్వరలోనే సామర్థ్యానికి అనుగుణంగా ట్రాన్స్‌ఫార్మర్లను మార్చేందుకు ప్రయత్నం చేస్తున్నాం. – అడిచర్ల శ్రీనివాస్, ఏడీఈ, గోదావరిఖని

తల్లి పాలపై అవగాహన

పెద్దపల్లిరూరల్: పుట్టిన వెంటనే తల్లి నుంచి వచ్చే ముర్రు పాలను శిశువుకు తాగించాలని, అవి రోగ నిరోధక శక్తిని ఎంతగానో పెంపొందిస్తాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రేమలత అన్నారు. పట్టణంలోని సాగర్ రోడ్‌లోని కేంద్రంలో సోమవారం తల్లి పాల వారోత్సవాల కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రజితతో కలిసి పాల్గొన్నారు. తల్లి పాల విశిష్టతపై అవగాహన కల్పించారు. ఆయా లత, మమత, పద్మ తదితరులున్నారు.

ముత్తారం: అడవిశ్రీరాంపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ దొడ్డ గీతారాణి–బాలాజీ మాట్లాడారు. ఏఎన్‌ఎం సునీత, అంగన్‌వాడీ టీచర్లు లలిత, శోభారాణి, లక్ష్మి, ఆశ కార్యకర్తలు రజిత, జ్యోతి, శశికళ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి: అప్పుడే పుట్టిన శిశువులకు గంట లోపు తల్లి పాలు పట్టించాలని, అవి వారి ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరమని అంగన్‌వాడీ మండల సూపర్‌వైజర్ విజయ అన్నారు. బసంత్‌నగర్‌లోని 1వ అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లి పాల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బసంత్‌నగర్ పీహెచ్‌సీ వైద్యురాలు హరితభవాని, నర్సు దేవాంజలి, అంగన్‌వాడీ కార్యకర్తలు రామలక్ష్మి, విజయ, రాజేశ్వరి, ఏఎన్‌ఎం సరిత, ఆశ కార్యకర్త రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



అడవిశ్రీరాంపూర్‌లో..

కమాన్‌పూర్: రొంపికుంట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. టీచర్లు శారద, లక్ష్మి పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌రూరల్: కనుకుల(మారుతినగర్)లోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరి, సఖి కేంద్రం సెంటర్ అడ్మినిస్ట్రేటర్ స్వప్న, కార్యదర్శి రాధ, ఎంఎల్‌హెచ్‌పీ రవళి, ఏఎన్‌ఎం తార, సఖి లీగల్ కౌన్సిలర్ సుమతి, అంగన్‌వాడీ టీచర్ గాయత్రి, ఆశ కార్యకర్త సంధ్య తదితరులున్నారు.

విజేతలకు అభినందన



విద్యార్థులతో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఠాకూర్

రామగుండం: ఈనెల 4న కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రాజశ్రీ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో రామగుండం విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. రామగుండం విక్టరీ షోటోకాన్ మాస్టర్ బోయపోతు రాము ఆధ్వర్యంలో పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు 15 ఈవెంట్స్ నిర్వహించగా.. అందులో 14 ఈవెంట్స్‌లో గెలుపొంది బహుమతులు సాధించారు. కటాస్ విభాగంలో హర్షిత, అభిజయ(ప్రథమ), ప్రణవి, శ్రీతేజ్, లాస్య, మన్మాయి(ద్వితీయ), వైష్ణవి, లక్ష్మీశ్రీహర్ష, హారిక, అశ్రిత, హంసిక(తృతీయ) బహుమతులు సాధించారు. స్పారింగ్ విభాగంలో వినూత్న ప్రథమ, మన్విశ్రీ, హరిచంద్, సహస్ర తృతీయ స్థానాలు సాధించారు. ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఠాకూర్–మనాలి ఠాకూర్ దంపతులు, వీఎస్‌కేఏఐ రాష్ట్ర సాంకేతిక డైరెక్టర్ వడ్డెపల్లి సురేశ్ తదితరులు అభినందించారు.

పెద్దపల్లిరూరల్: జిల్లాలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు కరీంనగర్‌లో జరిగిన కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచారు. కలెక్టరేట్‌లో కరాటే విద్యార్థులు అభిరాం, అగ్రివన్, అద్విక్‌ను కలెక్టర్ కోయ శ్రీహర్ష అభినందించారు. కరాటే మాస్టర్ లక్ష్మీనర్సయ్య ఉన్నారు.

గోదావరిఖనిటౌన్: కరీంనగర్‌లోని రాజశ్రీ కన్వెన్షన్ హాల్‌లో గురు నారాయణరెడ్డి మెమోరియల్ ఫస్ట్ నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్–2024 టోర్నమెంట్‌లో గోదావరిఖని జపాన్ షిటోరియా కరాటే స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. బ్లాక్ బెల్ట్ కటాస్ విభాగంలో పి.హార్దిక్ బంగారు, ఎం.ముక్తిశ్రీ, హేమలత మహాజి వెండి, పి.ధృవన్ కాంస్య పతకాలు సాధించారు.

పాలకుర్తి: బసంత్‌నగర్‌లోని ఇండియా మిషన్ సెకండరీ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించినట్లు పాఠశాల పీఈటీ కృష్ణమూర్తి తెలిపారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

పాలకుర్తి: యువత గంజాయి, డ్రగ్స్, మద్యం వంటి చెడు వ్యసనాలకు అలవాటు పడి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని పెద్దపల్లి సీఐ ప్రవీణ్‌కుమార్ కోరారు. సోమవారం ఈసాలతక్కళ్లపల్లి గ్రామంలో బసంత్‌నగర్ పోలీసుల ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటా సోదాలు నిర్వహించిన పోలీసులు సరైన పత్రాలు లేని 42 బైక్‌లు, 3 ఆటోలను గుర్తించారు. అనంతరం గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ మాట్లాడారు. బసంత్‌నగర్, ధర్మారం ఎస్సైలు స్వామి, లక్ష్మణ్, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పెద్దపల్లి సీఐ ప్రవీణ్‌కుమార్

శిక్షణ పరికరాలు పంపిణీ

రామగిరి: కల్వచర్ల గ్రామంలోని అంబేడ్కర్‌నగర్‌లో కుట్టు శిక్షణ నేర్చుకుంటున్న మహిళలకు సోమవారం రేండ్ల శారద–కుమార్‌స్వామి దంపతులు శిక్షణ పరికరాలను అందజేశారు. తన తండ్రి రేండ్ల వెంకటయ్య స్మారకార్థం మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కల్పిస్తూ కత్తెరలను అందజేశారు.

రైల్వే సమాచారం (రామగుండం)

రామగుండం నుంచి ప్రతీ మంగళవారం బల్హర్షా, వరంగల్ ఇరువైపులా రాకపోకలు సాగించే వారాంతపు రైళ్లు



బల్హర్షా వైపు..

12522 రప్తిసాగర్ ఎక్స్‌ప్రెస్ ఉదయం 10 గంటలకు
12592 గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ ఉదయం 09.39 గంటలకు
16093 చెన్నై ఎక్స్‌ప్రెస్ రాత్రి 6.58 గంటలకు
16787 శ్రీవైష్ణోదేవి కాట్రా ఎక్స్‌ప్రెస్ రాత్రి 07.34 గంటలకు
22352 పాటలీపుత్ర ఎక్స్‌ప్రెస్ ఉదయం 06.59 గంటలకు
22683 లక్నో ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 2.29 గంటలకు
22648 కొచ్చువెల్లి ఎక్స్‌ప్రెస్ ఉదయం 10.00 గంటలకు

వరంగల్ వైపు..

12688 మధురై ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 2.53 గంటలకు
16094 చెన్నై ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 3.28 గంటలకు
07648 సికింద్రాబాద్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 2.42 గంటలకు
22645 కొచ్చువెల్లి ఎక్స్‌ప్రెస్ ఉదయం 10.30 గంటలకు
20494 చండీఘర్ ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 2.53 గంటలకు

రక్తదానం

యైటింక్లయిన్‌కాలనీ: గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాధ అనే వృద్ధురాలికి అత్యవసరంగా ఓ ప్లేట్ రక్తం అవసరముండగా.. సోమవారం వైకే ఫౌండేషన్ సభ్యులు అనిల్, సాయి రక్తదానం చేశారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346608

నూతన విద్యాచట్టాలపై అవగాహన తప్పనిసరి



పెద్దపల్లిరూరల్: ఉన్నత విద్య కోసం ప్రభుత్వాలు అమల్లోకి తెస్తున్న నూతన విద్యాచట్టాలపై కనీస అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ అన్నారు. పెద్దపల్లిలోని క్రిసెంట్ పాఠశాల, బీఎడ్ కాలేజీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విద్యావిధానాలను వివరించారు. మహిళల్లో వచ్చే పలు రకాల రుగ్మతలపై జెండర్ స్పెషలిస్టు సుచరిత, స్వప్న వివరించారు. సంధ్యారాణి, కరస్పాండెంట్ ఆయాజ్, ప్రిన్సిపాల్ రాజేశ్, వైస్ ప్రిన్సిపాల్ జెబా తదితరులున్నారు.

లోకల్ వాయిస్

డ్రైనేజీ లేక ఇబ్బంది



పెద్దపల్లి పట్టణంలోని ప్రధాన రోడ్డులో డ్రైనేజీ లేక ఇబ్బంది తప్పడం లేదు. ఇంట్లో నుంచే వెలువడే మురుగు నీటి కోసం ఇంకుడు గుంత తవ్వించుకోవాల్సి వచ్చింది. జిల్లా కేంద్రంగా మారిన పెద్దపల్లి పట్టణంలో ప్రధాన వ్యాపారాలుండే ప్రాంతంలో మురుగు నీటి కాలువలు నిర్మించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ చూపాలి.
– విష్ణుమాలానీ, పెద్దపల్లి

గట్టెపల్లి వాసికి యోగా సామ్రాట్ అవార్డు



సంపత్‌కుమార్‌ను సన్మానిస్తున్న యోగా పండితులు

సుల్తానాబాద్: గట్టెపల్లి గ్రామానికి చెందిన సంపత్ కుమార్‌కు యోగా చికిత్స సామ్రాట్ అవార్డు పంపిణీ చేసినట్లు బ్లాక్ కాంగ్రెస్ చైర్మన్ దన్నాయక్ దామోదర్‌రావు తెలిపారు. సోమవారం కరీంనగర్ పట్టణంలో కరాటే, క్రీడలు, యోగా, గ్రంథరచన, కవిత్వం, సమాజ సేవ తదితర రంగాల్లో రాణిస్తున్న సంపత్‌కుమార్‌కు అవార్డు లభించడం మరింత ప్రోత్సాహాన్నిస్తుందని అన్నారు.

రక్తం నిల్వలు

కోల్‌సిటీ: గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి(జీజీహెచ్)లోని బ్లడ్ సెంటర్‌లో సోమవారం వరకు ఏ–పాజిటివ్ 13, బీ–పాజిటివ్ 15, బీ–నెగిటివ్ 2, ఏబీ–పాజిటివ్ 1, ఓ–పాజిటివ్ 15, ఓ–నెగిటివ్ 3 యూనిట్ల రక్తం అందుబాటులో ఉందని బ్లడ్ సెంటర్ ల్యాబ్ ఇన్‌చార్జి సంపత్ తెలిపారు. అత్యవసరంగా రక్తం కావాల్సిన వారు 90149 43487 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

పెద్దపల్లిరూరల్: జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని బ్లడ్ బ్యాంకులో ఏ–పాజిటివ్ 2 యూనిట్లు, బీ–పాజిటివ్ 8 యూనిట్లు, ఓ–పాజిటివ్ 12 యూనిట్లు అందుబాటులో ఉన్నాయని ల్యాబ్ ఇన్‌చార్జి సురేశ్ తెలిపారు. అత్యవసరంగా రక్తం కావాల్సిన వారు సెల్ నంబరు 94415 34430ను సంప్రదించాలని కోరారు.

చట్టబద్ధమైన హక్కులు కల్పించాలి

గోదావరిఖని: సింగరేణివ్యాప్తంగా పని చేస్తున్న సులభ్ కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధమైన హక్కుల సాధన కోసం చలో అసెంబ్లీ నిర్వహిస్తున్నట్లు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న పేర్కొన్నారు. సోమవారం యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఆగస్టు 10న చలో అసెంబ్లీకి తరలిరావాలని కోరారు. నాయకులు కృష్ణ, అశోక్, నరేశ్, కొంద్ర మొగిలి, కాంతయ్య పాల్గొన్నారు.

ఆలయాల్లో 'శ్రావణ' సందడి



పెద్దపల్లి శివాలయంలో పూజలు చేస్తున్న అర్చకుడు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని శివాలయాల్లో శ్రావణ తొలి సోమవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీమద్ల రామలింగేశ్వరస్వామి, స్టేషన్ రోడ్డు శివాలయంలో భక్తులు వేకువజాము నుంచే బారులు దీరారు. అర్చకులు శ్రీనివాస శర్మ పంచామృతాభిషేకాలు నిర్వహించారు. రాగినేడు, గౌరెడ్డిపేటలోని ఆలయాల్లోనూ భక్తులు పూజల్లో పాల్గొన్నారు.

సుల్తానాబాద్: పట్టణంలోని శివాలయం, సాంబశివాలయం, శంభుని ఆలయం, గుడి మిట్టపల్లి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు మహేశ్, రమేశ్ తీర్థప్రసాదాలు అందజేశారు.

విద్యుత్ తీగలకు మంటలు.. తప్పిన ప్రమాదం

సుల్తానాబాద్: శ్రీరాంపూర్ క్రాస్ రోడ్ వద్ద ఉన్న దుకాణాలపై విద్యుత్ తీగల్లో మంటలు ఎగిసిపడ్డాయి. సోమవారం పట్టణంలో అంగడి కావడంతోపాటు అప్పుడే ఆర్టీసీ బస్సు శ్రీరాంపూర్ వైపు వెళ్తుండగా మంటలు రావడంతో ఆందోళనకు గురయ్యారు. మంటల నుంచి పొగ రావడంతో అప్రమత్తమైన వ్యాపారులు దుకాణాల నుంచి బయటకు పరుగులు తీశారు. స్థానిక కాంగ్రెస్ నాయకుడు తిరుపతి విద్యుత్ అధికారులకు సమాచారమివ్వడంతో విద్యుత్ నిలిపేశారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకపోవడంతో ప్రజలు ఊపిరి తీసుకున్నారు.

సన్మానం

కాల్వశ్రీరాంపూర్: మొట్లపల్లిలో కార్యదర్శిగా పని చేసి సుల్తానాబాద్ మండలం మంచిరామి గ్రామ పంచాయతీకి బదిలీ అయిన కంకణాల రాజేశ్ కుమార్‌ను సోమవారం మాజీ సర్పంచ్ గోనె శ్యాం సన్మానించారు. పాలకవర్గ మాజీ సభ్యులు సరిత, మల్లేశం, రమేశ్, మొండయ్య, సంపత్, సుమలత, వరలక్ష్మి, సదయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాలకుర్తి: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారం లోడింగ్ విభాగంలో విధులు నిర్వహించి సోమవారం ఉద్యోగ విరమణ పొందిన కార్మికుడు సిద్ధ శంకర్‌ను యాజమాన్యం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

సీఎంకు స్వాగతం పలికిన వేణుగోపాలాచారి

కమాన్‌పూర్: అమెరికా పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి న్యూజెర్సీలోని సాయి దత్త పీఠం శివ విష్ణు ఆలయాన్ని సందర్శించగా.. అక్కడ ఉన్న మండల కేంద్రానికి చెందిన సముద్రాల వేణుగోపాలచారి స్వాగతం పలికారు. శాలువాలతో సన్మానించారు.